ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

బుధవారం 02 సెప్టెంబర్ 2026

## కృష్ణాష్టమికీ కసాయిశాలలు బంద్.. జీహెచ్ఎంసీ కడక్ ఆర్డర్స్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 2:**

శ్రీకృష్ణాష్టమి పండుగ టైమ్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గరం కడక్ నోటీస్ ఇచ్చింది భాయ్.. పండుగ రోజున నగరం మొత్తం మీద ఉన్న అన్ని పశువధశాలలు, రిటైల్ బీఫ్ షాపులు కంప్లీట్‌గా బంద్ ఉండాలని పక్కా ఆర్డర్స్ జారీ చేసింది. జీహెచ్ఎంసీ యాక్ట్ 1955లోని సెక్షన్ 533(బి) రూల్ ప్రకారం ఈ బ్యాన్ విధించారు. రూల్స్ బ్రేక్ చేసి ఎవరైనా దుకాణాలు తెరిస్తే ఖతమ్.. చట్టపరంగా భారీ యాక్షన్ ఉంటుందని వార్నింగ్ ఇచ్చిన్రు. ఈ బంద్ పక్కాగా అమలు అయ్యేలా చూడాలని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలకు జీహెచ్ఎంసీ కమిషనర్ లేఖ పంపింది. పబ్లిక్ ఎమోషన్స్‌ని రెస్పెక్ట్ చేస్తూ, లా అండ్ ఆర్డర్ ప్రశాంతంగా ఉండేందుకే ఈ డిసిషన్ తీసుకున్నట్లు ఆఫీసర్లు చెప్పిన్రు



### ఎయిర్‌పోర్టులపై రేవంత్ ఫుల్ ఫోకస్.. ఢిల్లీకి డిమాండ్ల దండకం!

2 లో



### 200 ఏళ్ల తర్వాత ఆడబిడ్డ.. దహిఫలే ఇంట 'జష్న్'!


రథంపై ఊరేగింపు.. డప్పు దరువులతో 'గార్గి'కి గ్రాండ్ వెల్‌కమ్!

2 లో



### నేపాల్‌కు మళ్లీ వరద 'వార్నింగ్'.. నదులు ఫుల్ స్పీడ్!

2 లో



### ఆవుతో సావాసం..

గడ్డి మేస్తున్న కుక్క మస్త్ కామెడీ!

3 లో

# ఢిల్లీలో సీన్ రివర్స్!

"ప్రభుత్వంలో అవినీతి--అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. పలువురు మంత్రులు, నేతలపై ఆరోపణలు వస్తున్నాయన్నారు.వాటిపై ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

## బతిమిలాడుతుందనుకుంటే... బాంబు పేల్చేసింది!

- ♦బుజ్జగిస్తారనుకుంటే...బిగ్ ట్విస్ట్
- ♦సురేఖ హుంకారం.. ఢిల్లీలో కలకలం
- ♦ఢిల్లీ పెద్దల ముందు మంత్రి ఫైర్
- ♦సీఎం రేవంత్ పై బాణాలే
- ♦హైకమాండ్‌కు సురేఖ షాక్
- ♦ఖర్గేతో భేటీ..కాంగ్రెస్‌లో మళ్లీ హీట్ పెంచిన కామెంట్స్
- ♦సురేఖ మాటలతో తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చ




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 2:** హస్తినలో కాంగ్రెస్ హైకమాండ్ భేటీలు హీట్ పెంచుతుంటే.. మంత్రి కొండా సురేఖ మాటలు మాత్రం పొలిటికల్ సీన్‌ను మరింత గరం చేసింది. పార్టీ క్రమశిక్షణ పేరుతో తనపై చర్యలు తీసుకోవాలని చూస్తే ఊరుకునేది లేదని ఆమె గట్టిగనే చెప్పింది..తనపై చర్యలు తీసుకునే కంటే ముందే సీఎం రేవంత్‌రెడ్డిపైనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం అటు ఢిల్లీ, ఇటు తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది.

**"నన్నెవ్వరు పిల్వలేదు.. నేనే వచ్చిన!"**

ఢిల్లీకి నన్ను ఎవరూ పిల్వ లేదని నేనా వచ్చానని మంత్రి కొండా సురేఖ తేల్చి చెప్పింది. ఢిల్లీ పర్యనటలో కాంగ్రెస్ అగ్రనేత మల్లికార్జున ఖర్గేతో భేటీ అనంతరం సురేఖ సంచలన వ్యాఖ్యలు చేసింది. తనపై క్రమశిక్షణ చర్యల ప్రయత్నాలు జరిగితే గట్టిగానే స్పందిస్తానని వార్నింగ్ ఇచ్చింది.క్రమశిక్షణ తప్పుతున్నది నేనా.. సీఎం రేవంతా అంటూ ప్రశ్నాస్త్రాలు విసిరింది.

**కూతురు మాట్లాడితే.. నన్నెందుకు బలి చేస్తరు?**

కూతురు సుస్మిత చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయడమేంటని సురేఖ ప్రశ్నించింది. మహిళలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేయాలని రాహుల్ గాంధీ చెబుతున్న విషయాన్ని గుర్తుచేసింది. కొన్ని పరిణామాల కారణంగానే తన కూతురు స్పందించిందని.. ఆమె మాటలకు తాను బాధ్యత వహించాల్సిన అవసరం లేదన్నది.

**ఏం..."బీసీ మహిళనని టార్గెట్టా?"**

పార్టీలో తనను కావాలనే టార్గెట్ చేస్తున్నారని సురేఖ ఆరోపించింది. తాను సీనియర్ బీసీ మహిళా నేతనని.. అందుకే తనపై కక్ష సాధింపు జరుగుతోందని మండిపడ్డది. కాంగ్రెస్‌లో బీసీలకు ఒక న్యాయం.. ఇంకోళ్లకు ఇంకో న్యాయమా అంటూ నిలదీసింది. ఎన్నికలు ఇంకా దూరంగా ఉండగానే బహిరంగ సభల్లో ఎమ్మెల్యే టికెట్లు ఎవరికి ఇస్తామంటూ సీఎం ఎలా ప్రకటిస్తారని సురేఖ ప్రశ్నించింది. పార్టీ నిర్ణయ ప్రక్రియను పక్కనపెట్టి స్వయంగా టికెట్లు ప్రకటించడం క్రమశిక్షణనా అని నిలదీసింది. పదేండ్లు నేనే సీఎంగా ఉంటా అని రేవంత్ చెప్పడం కూడా క్రమశిక్షణ పరిధిలోకి రాదా అని ఫైర్ అయింది.

**అవినీతి ఆరోపణలపై యాక్షన్ ఎక్కడ?**

తనపై చర్యలు తీసుకునే ముందు పార్టీలో, ప్రభుత్వంలో అవినీతి--అక్రమాల ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. పలువురు మంత్రులు, నేతలపై ఆరోపణలు వస్తున్నాయన్నారు.వాటిపై ఎవరు సమాధానం చెబుతారని ప్రశ్నించారు. కేబినెట్‌లోనే చాలామంది అసంతృప్తితో ఉన్నారని బాంబు పేల్చారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలన్నింటినీ హైకమాండ్‌కు రాతపూర్వకంగా వివరించానన్నారు.

**బర్తరఫ్ చేస్తే.. సీన్ సీరియస్!**

తనను రాజీనామా చేయాలని ఇప్పటివరకు ఎవరూ అడగలేదని సురేఖ స్పష్టం చేశారు. ఒకవేళ కేబినెట్ నుంచి బర్తరఫ్ చేసే ప్రయత్నం చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.బర్తరఫ్ చేస్తే ఏం జరుగుతుందో ఇప్పుడే చెప్పలేను.. కానీ తెలంగాణ సమాజం అలాంటి పరిణామాలను ఊరుకోదు అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

**ఢిల్లీ నుంచి హైదరాబాద్ దాకా.. పాలిటిక్స్ గరం!**

రేవంత్--పీసీసీ నాయకత్వం వరుసగా ఢిల్లీ పెద్దలను కలుస్తున్న టైంలోనే.. సురేఖ ఎదురు దాడి చేయడంతో కాంగ్రెస్ ఇంటి గుట్టు హస్తిన గల్లీల దాకా చేరినట్టయింది. బతిమాలుతుందని భావించిన సురేఖ.. బాణాలే సంధించడంతో కాంగ్రెస్‌లో సీన్ మరింత రసవత్తరంగా మారింది.

## కాంగ్రెస్ ఖతం కావాలె.. కేసీఆర్ సర్కార్ వాపస్ రావాలె: ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 2:**

కాంగ్రెస్ దోస్తానా వేస్ట్ అయిపోయింది, అంబర్‌పేట్ కోరంటి చౌరస్తాలో సీన్ మొత్తం హీటెక్కిపోయింది.. మన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సార్ కాల్ ఇస్తే చాలు.. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ జీ ఆధ్వర్యంలో పబ్లిక్ ధర్నాకు దిగింది. వేలాది మంది జనాలు, లేడీస్ రోడ్డు మీదకొచ్చి "హామీలు ఏవి భాయ్?" అని ప్లకార్డులు పట్టుకుని గడబిడ చేశారు. కాంగ్రెస్ 1000 రోజుల పాలనలో పైసా కామ్ జరగలేదు, అందుకే 'కాంగ్రెస్ బాకీ కార్డులు' పంచి పబ్లిక్‌కి అసలు మ్యాటర్ సమజ్ చేశారు. కాంగ్రెస్ దగా దుకాణం బంద్ అయ్యే టైమ్ వచ్చిందని, తెలంగాణ మళ్ళీ కిర్రాక్ అవ్వాలంటే మన కేసీఆర్ సార్ వస్తేనే సెట్ అవుతుందని కాలేరు వెంకటేశ్ గర్జించారు

## నోటీసుల గడబిడ బంద్.. ఈఆర్వో సార్ దెబ్బకి ఓటర్ల ముఖాల్లో రోనక్!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 2:**

బాగ్ అంబర్ పేట రామకృష్ణ నగర్ పార్క్ హియరింగ్ సెంటర్‌లో సీన్ జరా గరమైంది భాయ్.. ఎనోమోలైస్ నోటీసులు వచ్చిన ఓటర్లను 2002 నాటి మ్యాప్‌లు తేవాలని బీఎల్వో అధికారులు అడగడంతో జనాలు మైండ్ బ్లాక్ అయి కిరికిరి అయ్యారు. ఈ మ్యాటర్ తెలిసిందే తడవుగా అంబర్‌పేట్ బీజేపీ నాయకుడు ఏడెల్లి అజయ్ కుమార్ ఎంటర్ ఇచ్చి, డీఎంసీ మారుతి దివాకర్ సారుకి అసలు పాయింట్ సమజ్ చేసిండు. ఈఆర్వో సార్ కు సమ్జాయించి.. సార్ , అవన్నీ ఈసీఐ సైట్ నుంచే ఆన్‌లైన్లో డౌన్‌లోడ్ చేసి మీరే అప్‌లోడ్ చేయండి, ఓటర్లను పరేషాన్ చేయొద్దు అని అధికారులకు కడక్ ఆర్డర్ ఇచ్చారు. దెబ్బకి పంచాయితీ ఫినిష్ అయి, ఓటర్ల ముఖాల్లో స్మైల్ వచ్చింది. ఈ ప్రోగ్రామ్‌లో ఏఎంసీ బొడ్డు రవీందర్, జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్ కుమార్, శివకుమార్, బీఎల్వోలు ముక్తేశ్వరరావు, నాగలక్ష్మి, అనంత కృష్ణ, సోమశేఖర్ ఉన్నరు.

## ఫీజు బకాయిల మీద బిజేపి లడాయి.. డీసీపీకి తఖ్తా ఇచ్చి పర్మిషన్ చడాయి!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 2:**



మన బిజేపి స్టేట్ బాస్ ఎన్. రామచంద్రరావు సారు లీడర్‌షిప్‌లో సీన్ కడక్ కాబోతోంది.. సెప్టెంబర్ 7న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ దగ్గర "ఫీజుల బకాయి – బిజేపి లడాయి" ప్రోగ్రామ్‌కి మాస్ ప్లాన్ చేసిన్రు. ఈ లడాయికి పక్కా పర్మిషన్ ఇవ్వాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత మూర్తి మేడమ్‌ని కలిసేందుకు బిజేపి టీమ్ దిగింది. ఇందులో పార్టీ జనరల్ సెక్రటరీలు డాక్టర్ ఎన్. గౌతమ్ రావు, టీ. వీరేందర్ గౌడ్, వేముల అశోక్, ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ జి. ఆనంద్ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ జీఎస్ ఏడెల్లి అజయ్ కుమార్, సి. కృష్ణ గౌడ్ లీడర్లు అటాక్ మోడ్‌లో మాట్లాడి మేటర్ సమజ్ చేసిన్రు

## 1000 రోజుల కాంగ్రెస్ పీడన.. చార్జ్‌షీట్‌తో కేటీఆర్ కడక్ అటాక్!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 2**

: తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భాయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫుల్ గరం అయ్యి "ఛార్జ్ షీట్" రిలీజ్ చేసిండు. కాంగ్రెస్ 1000 రోజుల పాలన మొత్తం వేస్ట్ అని, ఇది వర్క్ కాదు.. పక్కా "పీడన" అని ఫైర్ అయ్యిండు. రైతు బంధు బంద్ చేసి 'రాహుల్ బంధు'కి మూటలు మోస్తున్నారని, రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్టు వేసి, రూ.20 వేల కోట్లతో 70 శాతం రైతులను ముంచారని ధ్వజమెత్తిండు.మిస్ వరల్డ్, మెస్సీ ఈవెంట్లకు పైసలు ఖర్చు పెడుతూ, రైతులకు నీళ్లు ఇవ్వకుండా కాళేశ్వరంపై కక్ష సాధిస్తున్నారని సెటైర్లు వేసిండు.లక్షల ఉద్యోగాల పేరుతో "జాబ్‌లెస్ క్యాలెండర్" ఇచ్చి నిరుద్యోగులపై లాఠీలు ఝుళిపిస్తున్నారని, డెవలప్‌మెంట్ లేకుండా రూ.4.50 లక్షల కోట్లు అప్పు చేసిందని కేటీఆర్ ఖతర్నాక్ కౌంటర్ ఇచ్చిండు



## వైఎస్సార్ అమర్ రహే.. 17వ వర్ధంతి వేళ రాజన్నకు నివాళ్లు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 2:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా హిమాయత్‌నగర్ డివిజన్ సీన్ మొత్తం ఎమోషనల్ అయింది..మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులంతా రాజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి గరం గరంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు.. "రాజన్న చేసిన సేవలు, తీసుకొచ్చిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ స్కీమ్‌లు రెండు రాష్ట్రాల పేద పబ్లిక్ గుండెల్లో ఫిక్స్ అయిపోయాయి, వాటిని ఎవరూ భూల్‌నహి సక్తే" అని కొనియాడారు. ఈ ప్రోగ్రామ్‌లో కాంగ్రెస్ సీనియర్ లీడర్ జి. రామన్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ ఎం ఏ నయీమ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అఖిల్ అహ్మద్‌తో పాటు మహేష్, జకీ, జైస్వాల్, అభిషేక్ రెడ్డి, ప్రియరాజ్, పూర్ణచందర్, కిరణ్, మోసిన్, శేఖర్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.



## ఢిల్లీలో సీఎం రేవంత్ బిజీ బిజీ.. గ్లోబల్ సమ్మిట్‌కి రాజ్ నాథ్ సింగ్ సైన్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2**

:సీఎం రేవంత్ రెడ్డి సాబ్ ఢిల్లీల బిజీ బిజీగా ఉన్నడు.ఇయ్యాల తెలంగాణ సర్కార్ దిమాగ్ ఖరాబ్ చేసే లెవెల్లో ప్లాన్ చేసిన "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్–2026" కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో గరం గరం స్పీడ్ పెంచారు.. భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరిగే ఈ సమ్మిట్‌లో రక్షణ ఎక్స్‌పోను ప్రారంభించాలని, ఎయిర్‌షో పర్మిషన్లు డిఫెన్స్ మినిస్టర్ రాజ్‌నాథ్ సింగ్ సాబ్ ను కలిసి పక్కా ఇన్విటేషన్ ఇచ్చారు. దేవరకద్ర డీఆర్డీఎల్ ప్రాజెక్టుకి ఫ్రీగా ల్యాండ్ అని, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం మొత్తం 1500 ఎకరాలు సెట్ చేస్తున్నామని ఆఫర్ ఇచ్చారు. ఏరోస్పేస్, స్పేస్ ఎక్స్‌పోలో సూర్యకిరణ్, త్రివిధ విమానాల ప్రదర్శన కిర్రాక్ క్రియేట్ చేయాలని, హెచ్ఏఎల్, డీఆర్డీవో కంపెనీలు దిగేలా హెల్ప్ చేయాలని విజ్ఞప్తి చేశారు. పక్కా ఇంటర్నేషనల్ రేంజ్‌లో ఈ సమ్మిట్ సెట్ కాబోతోంది

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# మార్కెట్‌కు మళ్లీ 'ఝుట్కా'.. మూడోరోజూ నష్టాలే!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2**

:దేశీ స్టాక్ మార్కెట్‌కు వరుసగా మూడో సెషన్‌లోనూ దెబ్బ మీద దెబ్బ పడింది. క్రూడ్ ఆయిల్ రేట్లు పెరగడం, బాండ్ ఈల్డ్స్ ఎగబాకడంతో ద్రవ్యోల్బణం మళ్లీ భగ్గుమంటుందేమోనని ఇన్వెస్టర్లు ఫుల్ అలర్ట్ అయ్యారు. దీంతో రిస్క్ తీసుకునే మూడ్ తగ్గిపోయింది.బుధవారం సెన్సెక్స్ 373.93 పాయింట్లు కోల్పోయి 76,570.35 వద్ద క్లోజ్ కాగా.. నిఫ్టీ 141.35 పాయింట్లు దిగజారి 23,914.45 వద్ద సెటిల్ అయింది. 24 వేల మార్క్ కింద ఉన్నంతవరకు బేరిష్ బాజా మోగే ఛాన్స్ ఉందని నిపుణుల మాట.ఆటో షేర్లకు గట్టిగానే షాక్.. నిఫ్టీ ఆటో 2 శాతానికి పైగా డౌన్. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ కూడా నష్టాల్లోనే. ఆయిల్--గ్యాస్ మాత్రం మార్కెట్‌కు భిన్నంగా మెరిసింది.



# అయోధ్య ట్రస్ట్‌లో 'రిఫార్మ్'.. ముగ్గురు కొత్త ఎంట్రీ!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2:**

అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ లో కీలక మార్పులు జరిగాయి. బుధవారం జరిగిన సమావేశంలో ముగ్గురు కొత్త సభ్యులను నియమించారు. ఢిల్లీకి చెందిన మహేశ్ భగచంద్కా, అయోధ్యకు చెందిన మదన్ మోహన్ పాండే, షికోహాబాద్‌కు చెందిన నిర్మలా యాదవ్ ట్రస్ట్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. మహేశ్.. దివంగత వీహెచ్‌పీ నేత అశోక్ సింఘాల్‌కు సమీప బంధువు. ఖాళీల నేపథ్యంలో ట్రస్ట్‌ను పునర్వ్యవస్థీకరించగా.. ఆలయ నిర్వహణను మరింత ప్రొఫెషనల్‌గా నడిపేందుకు తొలిసారిగా సీఈవో పోస్టు తీసుకొచ్చారు. ఈ ఉద్యోగానికి ఏకంగా 5,500కు పైగా అప్లికేషన్లు రావడంతో పోటీ గట్టిగానే ఉంది. త్రిసభ్య కమిటీ ముగ్గురి పేర్లు సిఫార్సు చేయగా.. వారిలో ఒకరిని సీఈవోగా ఎంపిక చేసే ప్రక్రియ చివరి దశలో ఉంది. రేపు 3న అధికారిక ప్రకటన వచ్చే ఛాన్స్ ఉందని సమాచారం.

## 'సీఎం.. సీఎం' నినాదాలు.. రాజ్‌గోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్!



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 2:**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి మరోసారి గరం గరం కామెంట్స్ చేశారు. వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్‌లోకి కొత్తగా వచ్చిన కొందరు పార్టీని కబ్జా చేసి పెత్తనం చేయాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ కుట్రలను తాను చూస్తూ ఊరుకోనని తేల్చేశారు. వైఎస్సార్ తమకు స్ఫూర్తి అని, తాము ఆయన నిజమైన శిష్యులమని చెప్పారు. ఎన్ని బెదిరింపులు, కుట్రలు వచ్చినా భయపడేది లేదన్నారు. పాత కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరగనివ్వబోనని స్పష్టం చేశారు.కార్యకర్తలు 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేయగా.. రాజ్‌గోపాల్ రెడ్డి అదిరిపోయే రిప్లై ఇచ్చారు. "ఆ టైం వస్తే.. బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి 'రాజన్న రాజ్యం' కొనసాగిస్తామని తెలిపారు.

## ఎయిర్‌పోర్టులపై రేవంత్ ఫుల్ ఫోకస్.. ఢిల్లీకి డిమాండ్ల దండకం!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 2:**



తెలంగాణ ఎయిర్‌పోర్టులపై సీఎం రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయిన సీఎం.. ఆదిలాబాద్, మామునూరు విమానాశ్రయాల పనులు జోరుగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. మామునూరు భూసేకరణ పూర్తి చేసి ఇచ్చామని తెలిపారు.రెండు వారాల్లో మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు టెండర్లు పిలిచి.. డిసెంబరులో ఖరారు చేసి అదే నెలలో పనులకు శంకుస్థాపన చేస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారు.ఆదిలాబాద్‌లో ప్యాసింజర్, కార్గో టెర్మినల్‌తో పాటు ఎంఆర్ వో ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. రన్‌వే ఖరారుకు రక్షణ--పౌర విమానయాన శాఖల జాయింట్ మీటింగ్ పెట్టాలని సూచించారు.

## వెయ్యి రోజులు కంప్లీట్.. పొంగులేటి ఫుల్ ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 2:**



కాంగ్రెస్ సర్కార్ 1000 రోజుల పాలన అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా దూసుకుపోతోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా అప్పగించినా.. ఆర్థిక ఇబ్బందుల్లోనూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని చెప్పారు. వరుస ఎన్నికల్లో ఓడినా బీఆర్ఎస్ నేతలకు జ్ఞానోదయం కాలేదని ఎద్దేవా చేశారు. సచివాలయంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడిన పొంగులేటి.. కేటీఆర్ వ్యాఖ్యలపై గరం అయ్యారు.హద్దు మీరి మాట్లాడితే.. జనం మళ్లీ క్షమించరు అంటూ కేటీఆర్‌కు చురకలు అంటించారు. రాహుల్ గాంధీపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సంస్కారహీనంగా ఉన్నాయంటూ మంత్రి మండిపడ్డారు.

## నేపాల్‌కు మళ్లీ వరద 'వార్నింగ్'.. నదులు ఫుల్ స్పీడ్!

### వానలు దంచికొడుతుంటే.. నదులు ఉప్పొంగుతున్నాయ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2**



:హిమాలయ దేశం నేపాల్‌కు భారీ వర్షాలు, వరదల ముప్పు ముంచుకొస్తోంది. రుతుపవనాలు యాక్టివ్ కావడంతో దేశవ్యాప్తంగా ఎడతెరిపిలేని వానలు పడుతున్నాయి. దీంతో పలు ప్రధాన నదులు ప్రమాదకర స్థాయికి చేరువయ్యాయి.బుధవారం ఉదయం నాటికి సన్ కోశీ, బుధి గండకి, మహాకాళి నదుల్లో నీటిమట్టాలు వార్నింగ్ లెవెల్ దాటాయి. ఇక లమ్‌జంగ్‌లోని మర్స్యంగ్ది నది ఇప్పటికే డేంజర్ మార్క్ క్రాస్ చేయడంతో టెన్షన్ పెరిగింది. నీటిమట్టం ఇంకా పెరుగుతుండటంతో దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అలర్ట్ చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్నవారు సేఫ్ ప్లేసులకు షిఫ్ట్ అయ్యేందుకు రెడీగా ఉండాలని సూచించారు. రాజధాని ఖాట్మండు సహా పలు ప్రాంతాల్లో వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో.. అధికారుల అలర్ట్స్‌ను ఫాలో అవుతూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నేపాల్‌లో 'జల ప్రళయం'.. పాపం 1,127 మంది ఖతం!

### 4,858 మంది గల్లంతు.. రెస్క్యూకు ఆర్మీ, ఇండియా--చైనా టన్నెల్ టీమ్స్ ఎంట్రీ!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2:**

నేపాల్‌ను ఫ్లాష్ ఫ్లడ్స్ అతలాకుతలం చేశాయి. వరద బీభత్సానికి మృతుల సంఖ్య ఏకంగా 1,127కు చేరగా.. మరో 4,858 మంది ఆచూకీ లేకుండా పోయారు. చిత్వాన్‌లో అత్యధికంగా 348 మంది మృతి చెందగా.. నవల్‌పరాసి ఈస్ట్ 217, వెస్ట్ 190, నువాకోట్ 155 మంది ప్రాణాలు కోల్పోయారు.బాధితుల కోసం 7,912 మంది పోలీసులు రంగంలోకి దిగగా.. ఇప్పటివరకు 6,541 మందిని సేఫ్‌గా రెస్క్యూ చేశారు. భోటే కోషి ఉగ్రరూపంతో రసువాలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు నేపాల్ ఆర్మీతో పాటు భారత్, చైనా టన్నెల్ రెస్క్యూ నిపుణులు రంగంలోకి దిగారు. గుర్తుపట్టలేని మృతదేహాలకు డీఎన్ఏ శాంపిల్స్ సేకరిస్తున్నట్లు ప్రధాని బాలెన్ షా తెలిపారు. ఇప్పటివరకు 95 మృతదేహాలను కుటుంబ సభ్యులు గుర్తించారు.





## రైతులు.. టీచర్లకు విజయ్ 'రిలీఫ్'!

కేసులన్నీ ఎత్తేసి.. ప్రజాస్వామ్యానికి సలాం కొట్టిన తమిళనాడు సీఎం!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2:తమిళనాడు సీఎం విజయ్ అసెంబ్లీలో కీలక నిర్ణయం ప్రకటించారు. రైతులు, టీచర్లు తమ హక్కులు, జీవనోపాధి కోసం శాంతియుతంగా చేసిన ఆందోళనలపై 2021 మే నుంచి 2026 ఏప్రిల్ మధ్య నమోదైన కేసులన్నింటినీ విత్‌డ్రా చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం రైతులు, ఉపాధ్యాయులపై ఇష్టారాజ్యంగా కేసులు పెట్టిందని విజయ్ ఫైర్ అయ్యారు. ప్రజాస్వామ్య హక్కులు కాపాడటమే తమ సర్కార్ లక్ష్యమని స్పష్టం చేశారు. తిరువణ్ణామలై ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు వ్యతిరేకంగా రైతుల నిరసనలపై పెట్టిన కేసులతో పాటు.. పరందూర్ ఎయిర్‌పోర్ట్ కు వ్యతిరేకంగా చేసిన ఆందోళనల కేసులనూ ఎత్తేస్తామని ప్రకటించారు."న్యాయమైన డిమాండ్లకు మా సర్కార్ అండగా ఉంటుంది" అంటూ రైతులు, టీచర్లకు విజయ్ భరోసా ఇచ్చారు. కేసుల ఉపసంహరణతో ప్రజలు--ప్రభుత్వం మధ్య నమ్మకం మరింత పెరుగుతుందని అన్నారు.

## 200 ఏళ్ల తర్వాత ఆడబిడ్డ.. దహిఫలే ఇంట 'జష్న్'!

### రథంపై ఊరేగింపు.. డప్పు దరువులతో 'గార్గి'కి గ్రాండ్ వెల్‌కమ్!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2**

:మహారాష్ట్రలోని బీడ్ జిల్లాలో దహిఫలే కుటుంబం 200 ఏళ్ల తర్వాత పుట్టిన ఆడబిడ్డతో పండుగ చేసుకుంది. ఐదో తరంలో అమ్మాయి పుట్టడంతో ఇంటిల్లిపాదీ ఆనందంలో మునిగిపోయారు. ఆస్పత్రి నుంచి చిన్నారి 'గార్గి'ని రథంలో ఊరేగిస్తూ ఇంటికి తీసుకొచ్చారు. డప్పులు, వాయిద్యాల మధ్య బంధువులు డ్యాన్సులు చేస్తూ సంబరాలు చేశారు."ఈ రోజు మా ఇంటికి లక్ష్మీదేవి వచ్చింది" అంటూ నాయనమ్మ సురేఖ సంతోషం వ్యక్తం చేశారు. తాత లింబాజీ సైతం భావోద్వేగానికి గురై.. ఇన్నాళ్ల ఆడపిల్ల లోటు తీరిందన్నారు. గార్గి తండ్రి మాట్లాడుతూ.. అబ్బాయి కోసం కాకుండా అమ్మాయి పుట్టాలని తానే కోరుకున్నానని చెప్పారు. ఆడబిడ్డ పుట్టుకను ఇంత ఘనంగా సెలబ్రేట్ చేయడం సమాజానికి మంచి మెసేజ్ ఇస్తోందని సామాజిక కార్యకర్తలు ప్రశంసించారు.

## మిడిల్‌ఈస్ట్‌లో మళ్లీ 'మంటలు'.. ఇరాన్‌పై అమెరికా మెగా అటాక్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2:**



మిడిల్‌ఈస్ట్‌లో మళ్లీ హైటెన్షన్ పీక్స్‌కు చేరింది. ఇరాన్‌లోని ఐఆర్‌జీసీ స్థావరాలపై అమెరికా భారీ దాడులు చేసింది. ఎయిర్ డిఫెన్స్, రాడార్, సముద్ర ఆస్తులు, కమ్యూనికేషన్ సైట్లు, మైన్‌లేయింగ్ సామర్థ్యాలను టార్గెట్ చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది.హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ మైన్‌లు అమర్చేందుకు సిద్ధమవుతోందన్న అమెరికా ఆరోపణల నేపథ్యంలో ఈ ఆపరేషన్ జరిగినట్లు తెలుస్తోంది. మరోవైపు ఇరాన్ జోర్డాన్, బహ్రెయిన్, ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై మిసైళ్లు, డ్రోన్లతో రిటార్ట్ ఇచ్చింది. ఇదిలా ఉంటే.. దక్షిణ ఇరాన్‌లో అమెరికా దాడుల్లో పౌరులు మృతిచెందినట్లు ఇరాన్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో వాషింగ్టన్--టెహ్రాన్ మధ్య టెన్షన్ మరింత ముదిరింది. హోర్ముజ్‌పై తమకు దాదాపు పూర్తి కంట్రోల్ ఉందని ట్రంప్ వ్యాఖ్యలు చేయడంతో పరిస్థితి మరింత సీరియస్‌గా మారింది.

## ట్రంప్ సర్కార్ కొత్త 'చెక్'..

### అమెరికా పాస్‌పోర్ట్‌కు ఇక పేరెంట్స్ ప్రూఫ్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2:**



అమెరికాలో బర్త్‌రైట్ సిటిజన్‌షిప్ పై ట్రంప్ సర్కార్ మరో కీలక కదలికకు సిద్ధమవుతోంది. అమెరికాలో పుట్టిన పిల్లలకు పాస్‌పోర్ట్ తీసుకోవాలంటే.. ఇకపై తల్లిదండ్రుల సిటిజన్‌షిప్ లేదా ఇమ్మిగ్రేషన్ స్టేటస్ ప్రూఫ్ చూపించాల్సి రావొచ్చని రాయిటర్స్ తెలిపింది. కొత్త ముసాయిదా అమల్లోకి వస్తే అమెరికన్ పేరెంట్స్ పాస్‌పోర్ట్, బర్త్ సర్టిఫికెట్ వంటి ఆధారాలు.. ఇమ్మిగ్రెంట్స్ గ్రీన్ కార్డ్, ×-94 వంటి పత్రాలు సమర్పించాల్సి రావచ్చు. ట్రంప్ ప్రభుత్వం 'బర్త్ టూరిజం'కు బ్రేకులు వేయడమే టార్గెట్‌గా పెట్టుకుంది. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌కు అనుగుణంగా ఈ ప్రతిపాదన సిద్ధమవుతున్నట్లు సమాచారం. అయితే దీనిపై చట్టపరమైన సవాళ్లు, వివాదాలు తలెత్తే అవకాశం ఉంది.



## రష్యా గగనతలంపై జెలెన్‌స్కీ 'వార్నింగ్'.. ఫ్లైట్స్‌కు ఫుల్ అలర్ట్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2:**

రష్యా గగనతలాన్ని వాడుకుంటున్న ఎయిర్‌లైన్స్, ఇతర ఆపరేటర్లకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ గట్టి హెచ్చరిక జారీ చేశారు. రష్యాపై భారీ డ్రోన్ దాడులు చేపట్టబోతున్నామని.. మాస్కో, సెయింట్ పీటర్స్‌బర్గ్ వంటి నగరాలకు విమానాలు నడిపేవాళ్లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.రష్యా తమ గగనతలాన్ని మూసేసే పరిస్థితి రావొచ్చని, అప్పటివరకు ఆ ప్రాంతం సివిల్ ఏవియేషన్‌కు సేఫ్ కాదని జెలెన్‌స్కీ అన్నారు. అయితే పౌర విమానయానానికి ముప్పు కలిగించే చర్యలు తాము చేపట్టబోమని స్పష్టం చేశారు. రష్యా దాడులకు ప్రతిస్పందనగానే సైనిక లక్ష్యాలపై విరుచుకుపడతామని తెలిపారు. "రష్యా మొదలుపెట్టిన యుద్ధమే.. ఇప్పుడు ఆ దేశ గగనతలాన్ని దెబ్బతీస్తోంది" అంటూ జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు.

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# బిగ్‌బాస్ హౌస్‌లో ఎవరు ఎవరు...

## లిస్ట్ చూస్తే ఫుల్ మసాలా!




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 2:**

బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10పై ఫ్యాన్స్‌లో ఫుల్ క్యూరియాసిటీ నెలకొంది. మరో నాలుగైదు రోజుల్లో షో గ్రాండ్‌గా స్టార్ట్ కానుండగా.. హౌస్‌లోకి వెళ్లే కంటెస్టెంట్లపై జోరుగా చర్చ నడుస్తోంది. బిగ్‌బాస్ ఫేమ్ ఆది రెడ్డి తాజా అప్‌డేట్ ప్రకారం.. అదిత్ ఈశ్వరన్, కామనర్ రోహిత్, హీరో కృష్ణుడు, శాలిని, ముఖేష్ గౌడ, ఆటో రాంప్రసాద్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరితో పాటు టెంపర్ వంశీ, సృష్టి వ్యాకరణం, ఆర్జే చరణ్, వర్షిణి సౌందరరాజన్, జాన్సీ, జబర్దస్త్ నరేష్, దేబ్జానీ మోదక్, చైత్ర రాయ్, నవరసాలు ఆర్కే, సుధీర్ రెడ్డి కూడా లిస్ట్‌లో ఉన్నట్టు సమాచారం. ఎవరు ఎంట్రీ.. ఎవరు టైటిల్.. అసలు మజా ఇప్పుడే స్టార్ట్ అయితది.






## శ్రేయా స్టైల్ అదుర్స్.. బోల్డ్ లుక్‌కు ఫిదా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 2:**

స్టైలిష్ ఫోటోషూట్‌లో శ్రేయా చౌదరి తన బోల్డ్ అండ్ కాన్ఫిడెంట్ లుక్‌తో అదరగొట్టింది. వైట్ స్పోర్ట్స్ బ్రా, బ్లాక్ హై-వెయిస్టెడ్ షార్ట్స్, థై-హై స్టాకింగ్స్, చంకీ లోఫర్స్‌తో ఫుల్ మోడ్రన్ అవతార్‌లో దర్శనమిచ్చింది. చెదిరిన అలల జుట్టుతో ఇచ్చిన స్టైలిష్ పోజులు ఫోటోలకు మరింత జోష్ తెచ్చాయి. ఈ అమ్మడి లుక్ చూసిన ఫ్యాషన్ లవర్స్.. మస్త్ స్టైల్ గురూ అంటూ ఫిదా అవుతున్నారు.



## కళ్యాణ్ బాబుకు చిరు విషెస్..

### తమ్ముడిపై అన్నయ్య ప్రేమ అదుర్స్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 2:**

ఏపీ డిప్యూటీ సీఎం, పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ బర్త్‌డే సందర్భంగా అన్నయ్య మెగాస్టార్ చిరంజీవి అదిరిపోయే విషెస్ చెప్పారు. పవన్‌ను ఆప్యాయంగా హగ్ చేసుకున్న ఫొటోలు షేర్ చేస్తూ.. చిన్నప్పటి నుంచే ఆయనలో సంకల్పం, బాధ్యత, ప్రజలకు మంచి చేయాలనే తపన చూశానని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎంగా గ్రామాలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తున్న తీరు తనకు గర్వంగా ఉందన్నారు. పిఠాపురం ప్రజలకు కుటుంబ సభ్యుడిలా అండగా నిలుస్తున్న పవన్.. భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## 5 నిమిషాల ఆలోచన.. రూ.5.3 లక్షల కోట్ల దౌలత్!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2:**



తోటి వాళ్లు నవ్వినా.. ఆయన మాత్రం డోంట్ కేర్.. రోజులో జస్ట్ 5 నిమిషాలు ఆలోచించి ఏదైనా సాధించాలనే ఛాలెంజ్ తనకే పెట్టుకున్నాడు. ఆలోచనతో ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌లేటర్ తయారు చేసి ఓ జపాన్ కంపెనీకి 1.7 మిలియన్ డాలర్లకు అమ్మాడు. ఆయనే సాఫ్ట్‌బ్యాంక్ ఫౌండర్ మసయోషి సన్.. తర్వాత అమెరికాలో టెక్నాలజీపై పట్టు సాధించి సాఫ్ట్‌బ్యాంక్ స్టార్ట్ చేశాడు. ఇంటర్నెట్‌కు ఫ్యూచర్ ఉందని ముందే పసిగట్టి టెక్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేశాడు. 2000లో అలీబాబాలో 20 మిలియన్ డాలర్లు పెట్టి భారీ లాభాలు కొట్టేశాడు. ఇప్పుడు ఏఐ రంగంలోనూ దూకుడుగా దూసుకెళ్తూ 'స్టార్‌గేట్' ప్రాజెక్టుకు ఛైర్మన్‌గా ఉన్నాడు. 2026 సెప్టెంబర్ నాటికి సన్ ఆస్తుల విలువ అక్షరాలా రూ.5.3 లక్షల కోట్లు..

## నేపాల్ వరదల్లో 'సోనూ' సాయం..

### బాధితులకు ఫుల్లు భరోసా!



**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 2:**

నేపాల్‌లో వరద బీభత్సంతో అతలాకుతలమైన జనాలకు బాలీవుడ్ నటుడు సోనూ సూద్ అండగా నిలిచారు. కాఠ్‌మాండు చేరుకున్న ఆయన.. భారత్ నుంచి తీసుకెళ్లిన ఆహారం, దుప్పట్లు, నిత్యావసరాలను బాధితులకు పంచారు. నిరాశ్రయులైన పిల్లలు, కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. రాబోయే నెలల్లోనూ సాయం కొనసాగించి.. వారి జీవితాలను మళ్లీ గాడిలో పెడతామని భరోసా ఇచ్చారు. మరోవైపు భారత్ సహా పలు దేశాలు నేపాల్‌కు రిలీఫ్ అందిస్తున్నాయి. ఈ విపత్తులో నేపాల్‌లో వెయ్యికి పైగా మంది మృతి చెందగా.. దాదాపు 4 వేల మంది గల్లంతైనట్టు తాజా నివేదికలు చెబుతున్నాయి.

## నికితా నయా లుక్.. జన్మాష్టమి శోభ అదుర్స్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 2:**

జన్మాష్టమి స్పెషల్ ఫోటోషూట్‌లో నికితా శర్మ ట్రెడిషనల్ అవతార్‌లో అదరగొట్టింది. గోల్డెన్ బార్డర్ ఉన్న నారింజ పట్టు చీర, డార్క్ జాకెట్‌తో సూపర్ ఎలిగెంట్‌గా కనిపించింది. మెడ నిండా టెంపుల్ జ్యువెలరీ, కలర్‌ఫుల్ గాజులు.. తలలో మల్లెపూలతో పండుగ కళ ఉట్టిపడేలా రెడీ అయింది. నికితా ట్రెడిషనల్ లుక్ చూసి ఫ్యాషన్ లవర్స్ వాహ్.. క్యా లుక్ హై అంటూ ఫిదా అవుతున్నారు.



## ఆవుతో సావాసం.. గడ్డి మేస్తున్న కుక్క మస్త్ కామెడీ!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2:**



సావాస దోషం మనుషులకే కాదు.. మూగజీవాలకూ ఉంటదని ఈ పెంపుడు కుక్క ప్రూవ్ చేసింది.. ఇంట్లోని ఆవుతో దోస్తీ కట్టేసిన శు నకం.. అది గడ్డి మేస్తుంటే తానూ పక్కనే చేరి గబగబా పచ్చి గడ్డి నమిలేసింది. ఆవులా గడ్డిని లొట్టలేసుకుంటూ మింగుతున్న కుక్కను చూసి నెటిజన్లు కడుపుబ్బా నవ్వుకుంటున్నారు. 'భైరవ--మంగళ' ఖాతాలో షేర్ అయిన ఈ వీడియో సోషల్ మీడియాలో దుమ్మురేపుతోంది. ఏకంగా 75 మిలియన్లకు పైగా వ్యూస్ కొల్లగొట్టింది. 'గత జన్మలో ఆవు అయ్యుంటది', 'దోస్తు గడ్డి తింటే ఇది కూడా షురూ చేసింది' అంటూ నెటిజన్లు ఫన్నీ కామెంట్లతో హోరెత్తిస్తున్నారు. ప్రస్తుతం ఈ గడ్డి గటక శునకం వీడియో ఫుల్ ట్రెండింగ్‌లో ఉంది.

## పెండ్లి జోష్‌లో విషాదం.. డీజే దుమ్ముకు ఇంటర్ స్టూడెంట్ కుప్పకూలిండు!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 2:**



పెళ్లి ఇంట్లో ఫుల్ సందడి.. డీజే సౌండ్‌కు దోస్తులతో కలిసి ఇంటర్ స్టూడెంట్ రవితేజ(17) దుమ్మురేపాడు. ఇంతలోనే సీన్ ఒక్కసారిగా సీరియస్ అయింది. డ్యాన్స్ చేస్తూ హఠాత్తుగా కుప్పకూలిన రవితేజను స్నేహితులు వెంటనే కోస్గి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కానీ అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. నారాయణపేట జిల్లా కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని పోతిరెడ్డిపల్లికి చెందిన రవితేజ.. స్నేహితుడి పెళ్లి వేడుకకు సోమవారం రాత్రి వెళ్లాడు. కాసేపటి క్రితం వరకు నవ్వుతూ, డ్యాన్స్ చేస్తూ ఉన్న యువకుడు ఒక్కసారిగా ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబసభ్యులు, దోస్తులు కన్నీరుమున్నీరయ్యారు. డీజే సౌండ్, విపరీతమైన శ్రమ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.



## వాణి కపూర్ స్టైల్‌కు ఫిదా.. గ్లామర్‌లో హుందా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 2:**

బాలీవుడ్ భామ వాణి కపూర్ తనదైన ధైర్యం, హుందాతనం.. నేచురల్ అట్రాక్షన్‌తో ఫ్యాషన్ లవర్స్‌ను, సినీ జనాలను ఫిదా చేస్తోంది. ఎలాంటి లుక్ అయినా తన స్టైల్‌తో అదుర్స్ అనిపించే ఈ ముద్దుగుమ్మ.. ట్రెండ్‌ను ఫాలో అవ్వడమే కాదు, తనదైన మార్క్ వేస్తోంది. గ్లామర్‌తో పాటు గ్రేస్‌ను మిక్స్ చేసి.. ఫ్యాషన్ ప్రపంచంలో తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంటోంది. వాణి లేటెస్ట్ లుక్స్ సోషల్ మీడియాలోనూ తెగ వైరల్ అవుతున్నాయి.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396